

# మనం నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం । 5 । అక్టోబర్ । 2023 । పేజీలు : 8


## ఆయిల్ సాగుకు ప్రభుత్వం రాయితీలు

**సూర్యాపేట అక్టోబర్ 04 మనం ప్రతినిధి:** ఆయిల్ సాగుకు ప్రభుత్వం రాయితీలు ఇస్తుందని, జిల్లాలో 10,500 ఎకరాల సాగు లక్ష్యమని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నేటి నుండి 11వరకు వారం రోజుల పాటు ఆయిల్ ఫామ్ వరంగా ప్రకటించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 1,410 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తయిందని, మిగిలిన 9100 ఎకరాలను సాగు చేసే విధంగా ప్రతి ఎఈఓ కృషి చేయాలని, అందుకు తగినట్లుగా రైతులకు పంటపై ప్రతి నెల స్థిరంగా నమ్మకమైన అధిక ఆదాయం ఇచ్చే సాగు అని వివరించాలని సూచించారు. ఈ ఫామ్‌లో అంతర పంటలుగా పాడి పశువులు, గొర్రెలు, మేకల, నాటు కోళ్ల పెంపకం ద్వారా ఆదాయం పొందవచ్చునన్నారు. ఒక ఎకరానికి 57 మొక్కలకు గాను కేవలం రూ. 20 చెల్లించాలని, ఒక్కో మొక్క రూ. 200 ఉంటుందని, ప్రభుత్వం రాయితీ కింద రూ. 180 చెల్లిస్తుందన్నారు. రైతుల బ్యాంకు ఖాతలో ఎకరానికి రూ. 4200 చొప్పున జమ చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ రైతులకు 100 శాతం, చిన్న సన్నకారు, బిసి రైతులకు 90 శాతం రాయితీ, ఇతరులకు 80 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**భువనగిరి, అక్టోబర్ 4 (మనం న్యూస్):** జిల్లాలోని రెండు నియోజక వర్గాలకు సంబంధించి మొత్తం 4 లక్షల 39 వేల 100 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా కలెక్టరు టి. వినయ్ కృష్ణారెడ్డి నేడొక ప్రకటనలో తెలిపారు. బుధవారం నాడు ఆయన ఓటరు తుది జాబితాను విడుదల చేయడం జరిగిందని తెలియచేస్తూ జిల్లాలోని రెండు నియోజక వర్గాలకు సంబంధించి మొత్తం 4,39,100 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి 1,05,404 మంది పురుషులు, 1,05,958 మంది స్త్రీలు కలిపి మొత్తం 2,11,362 మంది ఓటర్లు ఉన్నారని, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 1,14,388 మంది పురుషులు, 1,13,332 మంది స్త్రీలు, 18 మంది థర్డ్ జెండర్స్ కలిపి మొత్తం 2,27,738 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరిలో 18 నుండి 19 సంవత్సరముల వయస్సు గల ఓటర్లు భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి 7338 ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 7077 మంది కలిపి మొత్తం 14,415 మంది ఉన్నారని తెలిపారు. 80 సంవత్సరములు పైబడిన ఓటర్లు భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 3208 మంది, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 3870 మంది కలిపి మొత్తం 7078 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. దివ్యాంగులకు సంబంధించి భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి 5346 మంది ఓటర్లు, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 5707 మంది కలిపి మొత్తం 11,053 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. థర్డ్ జెండర్స్ ఓటర్లు ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 18 మంది ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఇవిఎం, వివిప్యాట్ మొబైల్ వాహనాల ద్వారా 406 ప్రాంతాలలో ఓటు వేసే విధానంపై ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. రెండవ ఓటరు సవరణ ముసాయిదా జాబితా 21-8-2023 నుండి రెండవ ఓటరు సవరణ తుది జాబితా తేది. 04-10-2023 నాటికి మొత్తం 11,629 మంది ఓటర్లు పెరిగారని, వీరిలో భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 1663 మంది పురుషులు, 2866 మంది స్త్రీలు కలిపి మొత్తం 4529 మంది ఓటర్లు పెరిగారని, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 3052 మంది పురుషులు, 4038 మంది స్త్రీలు, 10 మంది థర్డ్ జెండర్స్ కలిపి మొత్తం 7100 ఓటర్లు పెరిగారని, మొత్తం 2. 65 శాతం పెరిగారని తెలిపారు.



### విద్యార్థుల అల్పాహార ఏర్పాట్లను
## పరిశీలించిన అదనపు కలెక్టర్



**వలిగొండ, అక్టోబర్ 4 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి ఉదయమే అల్పాహారం అందించాలనే దృక్పథంతో ప్రవేశపెట్టనున్న అల్పాహార పథకం పనులను మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా శాఖ అధికారులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల 6 వ తేదీన ప్రారంభిస్తున్న సందర్భంగా విద్యార్థులకు చేయవలసిన అల్పాహార ఏర్పాట్లను, మధ్యాహ్న భోజన సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ప్రారంభించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి జిల్లా, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. విద్యార్థులకు అల్పాహార ఏర్పాట్లకు సంబంధించిన వంట పాత్రలు ఇతర సౌకర్యాలకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి, మండల తహశీల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకోజ్ భాస్కర్, ఎంపీఓ కేదారేశ్వర్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 04 మనం న్యూస్:** అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ఆయా ప్రాంతాలలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు విధిగా పౌష్టికాహారం అందించాలని ఐదవ స్థాయి సంఘ సమావేశ(మహిళా, శిశు సంక్షేమం) చైర్ పర్సన్ చింతారెడ్డి చంద్రకళ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఈఓ సురేష్ కూమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులలో పోషక విలువల లోపం లేకుండా ఉండేందుకు కేంద్రాల ద్వారా పలు రకాల పౌష్టికాహారాన్ని అందిస్తుందని, వివాహం జరిగి గర్భం దాల్చిన నాటి నుండి గర్భం దాల్చిన వారికి ఆరోగ్య లక్ష్మీ పథకంతో ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తుందని, అందుకు తగిన విధంగా అంగన్‌వాడి టీచర్లు వారికి ఆహారపు అల వాట్లు, ఆరోగ్య స్థితిగతులు, పిల్లల్లో బరువు పెరుగుదల పై అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బండ్ల శాంతకుమారి, వివిధ మండలాల సిడిపిఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**జిపిఎఫ్ విభాగాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్**

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక పూర్తిస్థాయి జిపిఎఫ్ విభాగాన్ని సిఈఓ సురేష్‌కూమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న మొత్తం 2399 ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ జిపిఎఫ్ ఖాతల రికార్డుల బదిలీ ప్రక్రియ ఇటీవల జరిగిన నేపథ్యంలో, పేమెంట్ కు సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో కార్యాలయం నుండి జిపిఎఫ్‌లోన్, ఫైనల్ పేమెంట్ కొరకు పెట్టుకున్న ధరఖాస్తులను ఇకనుండి ఇక్కడి నుండి పంపవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా 19 మంది ఉద్యోగుల రూ. 60,97,400లను కార్యాలయం నుండి చెల్లించారు. ఇక నుండి నల్లగొండకు వెళ్లకుండా నేరుగా జడ్పీ కార్యాలయం నుండే జిపిఎఫ్ సేవలను పొందవచ్చునని పేర్కొన్నారు.



**నేడు 6, 3 సంఘ స్థాయి సమావేశాలు**

జిల్లా పరిషత్ కార్యాలయంలో నేడు 06(సాంఘిక సంక్షేమం), 03(వ్యవసాయం) సంఘస్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కేసిఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణి

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 04 మనం న్యూస్:** మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో సిఎం కేసిఆర్ స్పోర్ట్స్ కిట్‌లను క్రీడాకారులకు బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ రామాంజుల రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... సిఎం కేసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డిలు క్రీడాకారుల సంక్షేమానికి ఎంతో ముందు చూపుతో ఆలోచించి ఈ కిట్లను పంపిణి చేస్తున్నారని, యువత క్రీడలలో నైపుణ్యాన్ని సాధించి రాష్ట్రానికి మంచి పేరు తెచ్చిపెట్టాలన్నారు. అనంతరం బతుకమ్మ చీరలను ఆ వార్డు మహిళలకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది టిపి ప్రసాద్, బిక్షం, సువర్ణ, సాయిప్రణయ్, జానీ, దశరథ, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

**బతుకమ్మ చీరలు పంపిణి**



రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిళ్లనుండి దసర పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరల ను అందిస్తుందని బిఆర్ఎస్ పార్టీ గండూరి కృపాకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని 45వ వార్డులోని గండూరి జానకమ్మ ఫ్లాంట్ వద్ద బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... మంత్రి జగదీష్‌రెడ్డి నాయకత్వంలో సూర్యాపేట అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని, మహిళల భద్రత కోసం షీటిం, భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలించిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి ఉపేంద్ర చారీ, విజయ, సాలయ్య బిక్షం, కళ్యాణ్, పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కార్యాలయాన్ని ప్రారంభించిన గాదరి

**తుంగతుర్తి అక్టోబర్ 04 మనం న్యూస్:** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యలయాన్ని బుధవారం శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ కమల దంపతులు ప్రత్యేకపూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణరెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డీనేటర్ రజాక్, బిఆర్ ఎస్ జిల్లా నాయకులు గుజ్జ యుగేంధర్, ఆ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గృహ లక్ష్మి పట్టాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే గాదరి

**తిరుమలగిరి అక్టోబర్ 04 మనం న్యూస్:** మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించి 172, అలాగే మున్సిపల్ పరిధిలోని 128 మందికి బుధవారం మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాలులో స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ చేతులమీదుగా గృహలక్ష్మి పథకంలో మంజురైన లబ్ధిదారులకు పట్టాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సిఎం కేసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా పథకాలు ప్రవేశ పెడుతున్నారని తెలిపారు. దళితబంధు, బిసి, మైనార్టీలకు ఆర్థికంగా బలపడేందుకు సహాయం కింద రూ. 1 లక్ష ఆర్థిక సాయం, ఇండ్లులేని వారికి స్వంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ. 3 లక్షలు, ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. రైతులకు 24 గం. విద్యుత్ పంట పెట్టుబడి సాయం, బీమా, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు దక్కుతుందని తెలిపారు. ఇవి కాక కళ్యాణ లక్ష్మి,



షాదీ ముబారక్, కేసిఆర్ కిట్ గొప్ప ఆలోచనతో అమలు చేసిన కేసిఆర్ అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్నాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతురాజు రజిని, మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, ఎంపిపి స్నేహలత, నాయకులు రఘునందన్‌రావు, పాలేపు చంద్రశేఖర్, తిరుమని యాదగిరి, భాస్కర్, లక్ష్మయ్య, అధికారులు కమీషనర్ దండు శ్రీనివాస్, ఎంపిడిఓ ఉమేష్‌చారి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలి

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 04 మనం న్యూస్:**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో కమ్యూనిస్టులపై, అభ్యుదయ వాదులపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సిపిఐ ఎం పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ప్రజల్లో సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి లబ్ధి పొందేందుకు సోషియల్ మీడియాను బిజెపి వాడుకుంటుందని విమర్శించారు. ఆ పార్టీ చేస్తున్న తప్పుడు కట్టు కథలను ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజల ను చైతన్య ప్రరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ మట్టిపెల్లి సైదులు, నరసింహారావు, గోపి, శ్రీకాంత్, రవి, వెంకన్న, అంజిబాబు, నరసయ్య, సతీష్, రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పిలో చేరికలు



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 04 మనం న్యూస్:** సూర్యాపేట జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ 13వ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 4(దుబ్బతండ), 5(దురాజ్‌పల్లి)వ వార్డులలోని 100 మంది ప్రజలు బుధవారం గాంధీనగర్‌లోని ఆమె నివాసంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... రానున్న ఎన్నికల్లో బిఎస్పి నుండి డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సూర్యాపేట నియోజకవర్గం నుండి పోటీ చేస్తారని, అరాచక శక్తుల పాలన నుండి విముక్తి పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుడిగ మల్లేష్, మహ్మద్ చాంద్ పాషా, రమణ, లింగయ్య, మధు, శ్రీను, నాగు నాయక్, మహేష్, శంకర్, సతీష్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీని నిర్వహించాలి

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 04 మనం న్యూస్:** ప్రభుత్వం 20 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీని నిర్వహించాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో సిఎం కేసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేపట్టి మాట్లాడారు. సిఎం కేసిఆర్ 9 ఏళ్ల పాలనలో విద్యార్థులు, నిరుద్యోగులు అడుగడుగునా దగ, మోసానికి గురవుతున్నారని, అసెంబ్లీ సాక్షిగా 13 వేల ఉపాధ్యాయ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి కేసిఆర్, కేవలం 5 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసి మోసం చేశారని అన్నారు. అందుకు సిఎం కేసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగ వ్యతిరేక విధానాలను పెద్ద ఎత్తున పిడిఎస్‌యు తరుపున పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు పుల్లురి సింహాద్రి, భరత్, రహీం, వేణు, ప్రశాంత్, సాయి, సన్నీ, చందు, గోపిచంధు,తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**మేళ్ళచెర్వు, అక్టోబర్4,మనంన్యూస్:**

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టి తహశీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు మాట్లాడుతూ.... గత 30సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులు చాలిచాలని వేతనాలతో నెలనెల వేతనాలు రాకున్న దుర్భర పరిస్థితులలో విధులు నిర్వహిస్తున్నారని జీవో 8ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 18వేల వేతనం, పీఎఫ్, ఈఎఫ్, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మి, సైదమ్మ, నబి, ధానయ్య, సునీత, సైదులు, రామయ్య, సీత,బుజ్జి, వీరమ్మ, వెంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి – అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే





**హుజూర్‌నగర్,అక్టోబర్4,మనంన్యూస్:** అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో రూ. 18లక్షల రూపాయలతో నిర్మించిన రామపురం మేజర్ బ్రిడ్జి వంతెన, కరక్కాయలగూడెం గ్రామంలో రూ. 49.10లక్షల రూపాయలతో నిర్మించిన వంతెనలను బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలో అంతర్గత రహదారులు, కల్వర్టు నిర్మాణాలు చేపట్టి ప్రజలకు ఉపయోగపడేలా చేశామన్నారు. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్‌లు కీత జయమ్మ ధనమూర్తి, అన్నెం శిరిషాకొండారెడ్డి, సలీమారంజాన్‌బేగం, ఎంపీటీసీలు మచ్చ వెంకటేశ్వర్లు, ముడెం గోపిరెడ్డి, ఎన్ఎస్పీ, పంచాయితీ రాజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ

**హుజూర్‌నగర్/గరిడేపల్లి, అక్టోబర్4,జమనంన్యూస్:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో దసరా కానుకగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలో రూ. 50లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దసరా పండుగ కానుకగా తెలంగాణ ప్రభుత్వం18సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బతుకమ్మ, దసరా



పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వేపలసింగారంలో... మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో బుధవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామపంచాయితీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

గరిడేపల్లిలో... మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా మహిళలకు బతుకమ్మ చీరలు, క్రీడాకారులకు క్రీడాసమాగ్రి, టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలువుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్, సర్పంచ్ కీత జ్యోతి రామారావు, ప్రజాప్రతినిధులు, మహిళలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పేదప్రజల పాలిట దేవుడు సీఎం కేసీఆర్

**– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**– బూరుగడ్డ గ్రామంలో డబుల్‌బెడ్ రూం ఇండ్ల పట్టాలు పంపిణీ**

హుజూర్‌నగర్,అక్టోబర్4,మనంన్యూస్: పేదప్రజల పాలిట దేవుడు సీఎం కేసీఆర్ అని అర్హులైన నిరుపేదలందరికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో... 30మంది లబ్దిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పట్టాలు, ఇంటి స్థలాలు లేని 220మంది పేదలకు ఇంటి స్థలాల పట్టాలు బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో డబుల్‌బెడ్ రూం ఇండ్లు, ఇంటి స్థల పట్టాలు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, కేసీఆర్ కిట్టు, రైతుబంధు, రైతుభీమా, ఆసరా పెన్షన్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలందిస్తూ పేద ప్రజల పాలిట దేవుడిగా కేసీఆర్ ఉన్నారన్నారు. అనంతరం కళ్యాణలక్ష్మి చెక్కులను, క్రీడాకారులకు స్పోర్ట్ కిట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల



సైదిరెడ్డి, సర్పంచ్ సలీమా రంజాన్‌బేగం, ఉపసర్పంచ్ శీలం ఆదెమ్మ, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు, పాల్గొన్నారు.

## రేషన్‌డీలర్ల కమీషన్ పెంచడం పట్ల హర్షం

**– ఎమ్మెల్యే సైదిరెడ్డిని సన్మానించి డీలర్ల సంఘం**



**హుజూర్‌నగర్,అక్టోబర్4,మనంన్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా రేషన్‌డీలర్లకు ప్రభుత్వం 1క్వింటాలకు 70శాతం నుండి 140శాతం కమీషన్ పంచుతూ జీవో జారీ చేయడం పట్ల హుజూర్‌నగర్ రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆద్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అద్యక్షులు ఇట్టిమల్ల సువార్త మధు, ప్రధాన కార్యదర్శి రంగం లింగయ్య, డీలర్లు నాగేంద్రబాబు, ధనమూర్తి, బాషా, నాగేశ్వర్‌రావు, శ్రీను, రమేష్, సతీష్, సాయి, వెంకటేశ్వర్లు, రాజేష్, లింగారెడ్డి, సావిత్రి, సత్యవతి, స్వప్న, సంధ్యాలు పాల్గొన్నారు.

## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

**హుజూర్‌నగర్,అక్టోబర్4 ,మనంన్యూస్:** పట్టణంలోని ఓ ఆసుపత్రిలో మహిళకు ఓ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా బుధవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లడ్‌డోనర్ గండు సతీష్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఓ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు సతీష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు పినపారాళ్ళ వంశీ, సాయి, శివశంకర్‌లు వ మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.



## వారసత్వ రాజకీయాలకు అంకురార్పణ చేసిందే మోదీ..!

**– కెసిఆర్ పై ప్రధాని కక్ష సాధింపు..!**

**– ప్రధాని వ్యాఖ్యలపై గుత్తా ఖండన..!**

**మిర్యాలగూడ అక్టోబర్ 04 (మనం న్యూస్) :** దేశవ్యాప్తంగా వారసత్వ రాజకీయాలకు అంకురార్పణ చేసిందే ప్రధాని నరేంద్ర మోడీ అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంతోమంది వారసత్వ రాజకీయాలకు మోడీ సమర్ధించుకుంటూ వస్తున్నారని చెప్పారు కేవలం రాజకీయ లబ్ధి కోసమే కేసీఆర్ పై అసత్యపు ఆరోపణలు చేశారని విమర్శించారు. సిబిఐ, ఈడి, ఐడి సమస్యలను తన గుప్పెట్లో పెట్టుకొని ప్రతిపక్షాలపై దాడులు చేయించి ప్రధాని నరేంద్ర మోడీ పెత్తనం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ఎన్నో త్యాగాలు చేసి ఉద్యమాలు జరిపి తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాలు సాధించుకున్నామని గాంధీ అడుగుజాడల్లోనే తెలంగాణ ప్రభుత్వం పాలన సాగిస్తుందని చెప్పారు కానీ మోడీ ఎలాంటి త్యాగాలు, ఉద్యమాలు చేయకుండా దేశానికి ప్రధాని అయ్యారని స్వాతంత్ర ఉద్యమంలో మోడీ అతని పార్టీ బిజెపి పాత్ర ఏమీ లేదని గుర్తు చేశారు. కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యలు భాగంగా అసత్యాలలో ప్రచారం చేస్తున్నాడని విమర్శించారు కేసీఆర్ పై ప్రధాని వ్యాఖ్యలు అతని దురహంకారానికి నిదర్శనం అన్నారు. కేసీఆర్ అనుకుంటే శాసనసభ పక్ష నేతలు మద్దతు తెలిపితే తెలంగాణ ప్రజలందరూ అంగీకరిస్తే ఏదో ఒక రోజు కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. ప్రధాని వ్యాఖ్యల పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.



# నేటితో సొంతింటి కల సాకారం....

## – నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్



**నాగార్జునసాగర్ అక్టోబర్4 మనం న్యూస్ :** నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో బుధవారం 58 జీవో కు సంభిందించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని నివాస గృహాల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభించారు సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం ఎమ్మెల్యే నోముల భగత్ స్వయంగా హక్కుదారులకు హక్కు పత్రాలను అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ ఉప ఎన్నికలలో ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు ఇచ్చిన హామీలో భాగంగా 'బీఆర్ఎస్' ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో గతంలో 59 జీవో లబ్ధిదారులకు ప్రతి గడప,గడప కు వెళ్లి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేశామని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో గృహాలలో ఎవరైతే 14 సంవత్సరాలపైబడి నివాసం ఉంటున్నారో వారికి తమ సొంత ఇంటి కలను సాకారం చేయాలనే ఉద్దేశంతో 'బిఆర్ఎస్' ప్రభుత్వం ' గత జూలైలో 58, జీవో ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వం ఉచితంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 438 మంది లబ్ధిదారుల ఇండ్లు మీసేవ ద్వారా నమోదు చేసుకోగా అందులో 258 మందికి ఈరోజు రిజిస్ట్రేషన్ హక్కు పత్రాలు అందివ్వటం జరిగిందని మిగతా 180 మందికి హక్కు పత్రాలు సాంకేతిక కారణాల వల్ల అందివ్వలేకపోతున్నామని త్వరలో వారికీ కూడా అందివ్వడం జరుగుతుందని తెలిపారు. నేటితో వారి సొంతింటి కల సహకారం అయిందని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ట్రైకాబ్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, మున్సిపల్ చైర్పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డి,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, వైస్ చైర్మన్ మందా రఘువీర్, కార్యదర్శి కాటు కృష్ణ, జడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, సీఐ బీసన్న, ఎస్సై సంపత్ గౌడ్ , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు లో బతుకమ్మ చీరలు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మేళ్లచెరువు మండలం అక్టోబర్ 4 ( మనం న్యూస్):** మేళ్లచెరువు మండల మేళ్లచెరువు మండల పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీలకు సంబంధించిన మహిళలకు బతుకమ్మ చీరలు క్రీడాకారులకు క్రీడాకిట్లు ఎమ్మెల్యే సైదిరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కెసిఆర్ గ్రామాలలో యువకులు ఆడుకోవడానికి ప్రతి గ్రామ పంచాయతీలో క్రీడ మైదానాలను ఏర్పాటు మైదానంలో ఆడుకోవడానికి స్పోర్ట్స్ కిట్టు క్రికెట్ కు సంబంధించిన కిట్టు మిగతా క్రీడలకు సంబంధించిన స్పోర్ట్స్ కిట్టును ఉండాలని అవి కూడా పంపిణీ చేశారు. ఒకప్పుడు దసరా పండగ అంటే ఏదో నాలుగు రోజులు జరుపుకునే పండగలాగ ఉండేది తెలంగాణ వచ్చిన దగ్గర నుండి ప్రతి గ్రామాలలో తొమ్మిది రోజులుగా బతుకమ్మ ఆడి 9వ రోజున సద్దుల బతుకమ్మ ముగిస్తున్నారు బతుకమ్మ అంటే ఇప్పుడు తెలంగాణ ప్రజలందరికీ చిన్న పిల్లలతో సహా అర్థం తెలిసే విధంగా కెసిఆర్ దసరా పండక్కు అంత ప్రాధాన్యత తెచ్చాడు.పండగ రోజు ప్రతి ఆడపడుచు కానుకగా బతుకమ్మ చీరలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మ, జడ్పిటిసి సాధన రెడ్డి పద్మ, మేళ్లచెరువు సర్పంచ్ పందిరిపల్లి శంకర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, ఎంపీడీవో, ఈవో, ఎమ్మార్వో, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, అంగన్వాడి టీచర్లు ఆయాలు రేషన్ డీలర్లు సర్పంచులు,టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తపాలా ఉద్యోగుల ఒక్కరోజు సమ్మె

**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 4 (మనం న్యూస్):** తపాలా ఉద్యోగులు బుధవారం పలు డిమాండ్లతో కూడిన ఒక్కరోజు సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపాలా ఉద్యోగులకు ఎనిమిది గంటల పని మరియు పెన్షన్ తో పాటు అన్ని ప్రయోజనాలను మంజూరు చేయాలని, జిడిఎస్ లను రెగ్యులర్ చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ 5 లక్షలకు పెంచాలని మరియు గ్రాడ్యుటి కలెక్షన్లను పెంచాలని డిమాండ్ చేశారు. టార్గెట్స్ మేళాల రూపంలో జిడిఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని రకాల వేధింపులను ఆపివేయాలని మరియు జిడిఎస్ ఉద్యోగుల సమ్మెకు అన్ని రాజకీయ పార్టీలు మరియు వివిధ సంఘాల సంఘీభావము తెలుపుతున్న నేపథ్యంలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మేడి అంజయ్య, పి నరసయ్య ఎండి మాలిన్, ఎండి ఫారుక్ మరియు పి జహంగీర్



తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి స్థాయిలో ఉండి కూడా పచ్చి అబద్ధాలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు

## –బి.ఆర్.ఎస్ నాయకులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి



**మోత్కూర్:** బీజేపీ పార్టీ లో ప్రధాన మంత్రి స్థాయి వ్యక్తి కూడా పచ్చి అబద్ధాలు మాట్లాడి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని బి.ఆర్.ఎస్ నాయకులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు బుధవారం మోత్కూర్ విలేకర్లతో మాట్లాడుతూ మొన్నటి వరకు కవిత పై లేనిపోని అభాండాలు వేసి లేనిపోని కల్పిత కేసులు వేసి బదనాం చేద్దమనుకున్నరని అది కాస్త బెడిసికొట్టేసరికి ఇప్పుడు ఏకంగా కెసిఆర్ పైననే వారికి అలవాటైందని ఎన్నోసార్లు అసెంబ్లీ లో తెలంగాణ ఏర్పాటు పై విషం కక్కే ప్రధానమంత్రి తెలంగాణ కు వట్టి చేతులతోటి ఊపుకుంటా వచ్చుడు ఊదరగొట్టే ఉపన్యాసం ఇచ్చుడు వచ్చిన బాట పట్టి పోవుడు . వచ్చిపోవుడు దారిఖర్చులు దండగ తప్ప తెలంగాణ కు ఒరగపెట్టింది ఏంలేదుని అన్నారు తెలంగాణ కోసం బి.ఆర్.ఎస్ . పార్టీ ఏం చేసిందో లెక్కలతో సహా కనీసం గంట సేపు గుక్కతిప్పుకోకుండా మా సాధారణ ప్రజానీకం చెప్పగలరని.మీరు తెలంగాణ కు ఏం చేసారో కనీసం అరా నిమిషం అయినా చెప్పగలరా అని ప్రశ్నించారు . రంగారెడ్డి పాలమూరు కు జాతీయ హోదా ఇవ్వరు రానున్న ఎన్నికల్లో మీకు తగిన బుద్ధి చెప్తరని తెలిపారు.

## పంటలను సర్వే చేస్తున్న వ్యవసాయ అధికారి



**నాంపల్లి :** వాన కాలంలో నమోదు చేసిన పంటలకు సంబంధించి వెరిఫికేషన్ లో భాగంగా మండలంలోని పెద్దాపురం రెవెన్యు గ్రామంలో మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు డి .ఎల్లయ్య గారు పంటలను పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా పత్తి,వరి ఇతర పంటలను సర్వే నెంబర్ల వారీగా వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారిని అనూష, రైతులు గణేష్ మరియు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలోరాజకీయ శిక్షణ తరగతులు



**నాగార్జునసాగర్ అక్టోబర్ 4 మన న్యూస్ :** నందికొండ మున్సిపాలిటీ పరిధిలో 13,14,15, తేదీలలో రాష్ట్రస్థాయి నియోజకవర్గ ఇన్చార్జ్ లకు ఆమ్ ఆద్మీ పార్టీ శిక్షణ కార్యక్రమాలను ఎలక్షన్ ఇంచార్జ్, ఢిల్లీ ఎమ్మెల్యే సోమనాథ్ భారతి గారిచే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలనేవి తెలంగాణలో త్వరలో జరగబోయే ఎన్నికలలో భాగంగా నియోజకవర్గాల వారీగా నియోజకవర్గ ఇన్చార్జులు, పార్టీ కార్యకర్తలు ఏ విధంగా సంసిద్ధం కావాలి,ప్రజాక్షేత్రంలో ప్రస్తుత రాజకీయాలకు విరుద్ధంగా న్యాయపరమైన పోరాటం, అదేవిధంగా తెలంగాణలో పార్టీని బలోపేతం చేసే దిశగా ఈ శిక్షణ తరగతులు ఉంటాయని అన్నారు అదేవిధంగా రేపు ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో కేంద్రంలో నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి దురహంకార పాలనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్,బుర్ర రాము గౌడ్, డాక్టర్ అన్సారి,వినయ్ రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జ్ లు చేగోండి మహేందర్, ప్రసాద్ యాదవ్,నాగరాజు నాగార్జునసాగర్ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఈసం నాగార్జున పాల్గొన్నారు.

# మృతుని కుటుంబనికి ఆర్థిక సహాయం చేసిన గుత్తా అమిత్ రెడ్డి



**నల్గొండ, అక్టోబర్ 4( మనం న్యూస్ ) :** నల్గొండ పట్టణానికి చెందిన సైకిల్ మెకానిక్ సయ్యద్ సలీం ఇటీవలే గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు.కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం తెలియజేయడంతో పాటు ,వారికి గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరుపున రూ. 10,000/–(పది వేల) ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి గారి సహకారంతో అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్,%దీ=చా% మైనారిటీ లీడర్ హన్ను,హరికృష్ణ,%బూణ% గోవర్ధన్ రెడ్డి,%లూా% రా%శీ% ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

# స్కీములని స్కాములుగా మారుస్తున్న బీఆర్ఎస్

**వేములపల్లి అక్టోబర్ 4 ( మనం న్యూస్):** సంక్షేమ పథకాల పేరుతో అమలు చేస్తున్న స్కీములన్ని స్కాములుగా మారుస్తూ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకుండా తీరని అన్యాయం చేస్తున్నారని ఎంపీపీ పుట్టల సునీత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడ బోయిన అర్జున్ అన్నారు.బుధవారం శెట్టిపాలెం గ్రామంలో వనం విజయలక్ష్మి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే వైఖరికి నిరసనగా మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసిల్దార్ శ్రీనివాస్ శర్మకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా ఇంటి కొరకు ఎదురుచూస్తున్న విజయలక్ష్మి గృహలక్ష్మి పథకంలో తన పేరును తొలగించారని ప్రశ్నించగా, జావబుదారీగా ఉండవలసిన ఎమ్మెల్యే సహనం కోల్పోయి ప్రశ్నించిన మహిళలను దూషించడం పోలీసులతో ఆమెను అక్కడ నుండి గెంటివేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గతంలో అనేకసార్లు ప్రోటోకాల్ పాటించకుండా దళిత ఎంపీపీని అవమానపరిచిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే ప్రభుత్వ కార్యాలయంలో చుట్టు కాకుండా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం చుట్టూ తిరిగే దుస్థితి ప్రజలకు పాలకులు కల్పించాలని అన్నారు. దళిత బంధు, బీసీ బందు ఆశ చూపి ఐదు ఆరుగురు ఇతర పార్టీ వారిని చేర్చుకొని వందల సంఖ్యలో చేరారంటూ దుష్ ప్రచారాలు చేస్తూ ప్రజలను అయోమయం గురిచేస్తున్న ఎమ్మెల్యే అని అన్నారు. ఇలాంటి అమానుష్ చర్యలు మానుకొని విజయలక్ష్మి కి భేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ




కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమ్మడబోయిన అర్జున్, రావు ఎల్లారెడ్డి, పల్ల వీరయ్య ,పల్ల సోమమ్మ, పుట్టల శ్రీను, బూసిరెడ్డి వెంకటరెడ్డి రేగటి రవీందర్ రెడ్డి ,నాగవెల్లి మధు, బీరెల్లి సతీష్ రెడ్డి, గంజి శ్రీనివాస్ పిల్లల సందీప్ ,ఎస్కే హాజీ, నగేష్ ప్రవీణ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలలో పేదలకు చోటు లేదు..

**– భాజపా జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి**

**వేములపల్లి అక్టోబర్ 4 ( మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్న సంక్షేమ పథకాల్లో పేదలకు చోటు లేదా అని బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే చేత అవమానానికి గురైన వనం విజయమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలకు లేవా అని కేవలం టిఆర్ఎస్ కార్యకర్తలకే అని ప్రకటిస్తే వారికి సంబంధించిన వారు మాత్రమే టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటారన్నారు. వనం విజయ బిజెపి కార్యకర్త కాదని వారి కుటుంబ సభ్యులు దేశభక్తి కలిగిన ఆర్ఎస్ఎస్ కార్యకర్త అని ఆయన అన్నారు గృహలక్ష్మి పథకంలో అర్హురాలైన వనం విజయమ్మ లేనిపోని సాకులతో లబ్ధిదారుల జాబితా నుంచి మొండి చూపడం బాధాకరమన్నారు. బిజెపి మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించి గౌరవిస్తుంటే టిఆర్ఎస్ నాయకులు మాత్రం గ్రామసభల్లో మహిళలను గౌరవించకుండా అసభ్య పదజాలంతో దూషించడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు గతంలో సైతం ఎమ్మెల్యే భాస్కరరావు ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలను దూషించిన వ్యక్తి అని అన్నారు ధాన్యం విక్రయ సమయాల్లో మిల్లర్లు రైతుల నుంచి తరుగు పేరుతో 12 నుండి 15 కేజీలు తగ్గిస్తూ నష్టపరిస్తున్న ఎమ్మెల్యే భాస్కరరావు మిల్లర్ల నుంచి కోట్లాది రూపాయలు తీసుకొని రైతులు పక్షాన మాట్లాడలేదన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం వేసిన సిసి రోడ్లు నడవరాదని మిషన్ భగీరథ నీళు తాగరాదని దౌర్జన్యాలకు పాల్పడిన నాయకులు ఎమ్మెల్యే నల్లబోతు భాస్కరరావు అని ఆయన ఆరోపించారు పేదలంటే గౌరవం లేకుండా అసభ్య పదజాలాలు వాడే జ్ఞానం లేని వ్యక్తి భాస్కర రావు అని ఆయన మండిపడ్డారు గృహలక్ష్మి జాబితాలో వనం విజయమ్మ లబ్ధి చేకూర్చాలని లేని పక్షంలో బిజెపి అధికారంలోకి రాగానే ఆవాస్ యోజన కింద ఇల్లు మంజూరు చేయించి ఇస్తామన్నారు



రానున్న ఎన్నికల్లో మహిళలందరూ ఒక తాటిపై ఉండి ఎమ్మెల్యే భాస్కరరావుకు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు ఇప్పటికైనా ఎమ్మెల్యే భాస్కరరావు తన వైఖరిని మార్చుకొని వనం విజయం కు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో బిజెపి ఆందోళనలు ఉధృతం చేస్తుందన్నారు కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ రతన్ సింగ్ ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు చలమల్ల సీతారాంరెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు చిర్ర సాంబమూర్తి ,పెద్దమ వెంకన్న పందిరి భాగ్యమ్మ, జవాజి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో ముదిరాజులకు సీట్లు కేటాయించాలి

**– ఈనెల 15న యాదాద్రి భువనగిరి జిల్లాలో బైకు ర్యాలీ, సభ**



**భువనగిరి, అక్టోబర్ 4 (మనం న్యూస్):** రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజుల జనాభా దామాషా ప్రకారం చట్ట సభలలో, పార్టీ పదవులలో సీట్లు కేటాయించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం భువనగిరిలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా స్థాయి సమావేశంజిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి రంగాలలో తమ హక్కుల కోసం ఈనెల 15న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయిలోముదిరాజులతో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందుగ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఆ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ముదిరాజులకు సముచిత స్థానం కల్పించకపోతే రానున్న ఎన్నికలలో తగిన బుద్ధి చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నరసింహ, జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ పాశం సంజయ్బాబు, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, సభ జిల్లా కార్యదర్శి పల్లెపాటి బాలయ్య, కుక్కదుగ సోమయ్య, ఇట్టబోయిన గోపాల్, భాష బోయిన రాజేష్ బిస్కుంట్ల సత్యనారాయణ, సాధు విజయకుమార్, చిక్కుల వెంకటేష్, జిన్నా కృష్ణ, ఉడుత భాస్కర్, బోయిని ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో ఆర్డీవో కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి



**చండూర్ – అక్టోబర్ 4 ( మనం న్యూస్ ):**

చండూరు మండల కేంద్రంలో నూతన రెవిన్యూ డివిజన్ కార్యాలయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో కలిసి బుధవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... కెసిఆర్ నాయకత్వమే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని, గృహలక్ష్మి పథకం ద్వారా పేదవాడి సొంత ఇంటి కలలను నెరవేర్చిన నాయకుడు కేసీఆర్ అని, నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ మహమ్మారిని తరిమికొట్టి, ఇంటింటికి కృష్ణ జలాలను అందించిన ఘనత, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నది కేసీఆర్ ఉద్దేశం అని, వచ్చే శాసనసభ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిం చాలని ప్రజలను కోరారు. తదనంతరం గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్ర్మంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తెలంగాణ గీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్, జడ్పిటిసి కర్నాటి వెంకటేశం, మున్సిపల్ చైర్పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకన్న, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అనపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీలో ఆధునిక టెక్నాలజీ పై దృష్టి సారించాలి..!

## సాంకేతిక పట్టు సాధిస్తేనే వృత్తిలో రాణింపు..!



**మిర్యాలగూడ, అక్టోబర్ 04 (మనం న్యూస్) :**

ప్రస్తుతం ఫోటో, వీడియోగ్రఫీ లేనిదే ఏ వేడుక జరపడం లేదని ఈ నేపథ్యంలో ఈ వృత్తిని ఎంపిక చేసుకున్న ప్రతి ఒక్కరూ ఆధునిక టెక్నాలజీ పై దృష్టి సారించాలని, సాంకేతికంగా పట్టు సాధిస్తేనే ఈ వృత్తిలో రాణింపు సాధ్యమవుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. ఈ నెల 6,7,8 వ తేదీల్లో హైద్రాబాద్ కేబీఆర్ కన్వెన్షన్ లో జరిగే ఫోటోగ్రఫీ ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, ఫోటో గ్రఫీ యూనియన్ గౌరవ అధ్యక్షులు నల్లమోతు సిద్ధార్థ, మిర్యాలగూడ డివిజన్ ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షులు సిరిమల్లె వెంకన్న గౌడ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆయా వేడుకల వేళ తీసే ఫోటోలు, వీడియోలు వెలకట్టలేని జ్ఞాపకాలుగా ఉంటాయని ఆ వృత్తిని ఎంచుకున్న ప్రతి ఒక్కరూ తమ ప్రత్యేకతను చాటుకోవాలని కోరారు. అనంతరం సంఘం అధ్యక్షులు సిరిమల్లే వెంకన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడారు. ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ ఎక్స్ పో ప్రదర్శనకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పందిరి లక్ష్మణ్, అధికార ప్రతినిధి కొత్తపల్లి సైదులు,ఉపాధ్యక్షుడు నాగార్జున, సీనియర్ ఫోటోగ్రాఫర్లు సిలివేరు వెంకన్న, కాలంగి బ్రహ్మం, యూనియన్ సభ్యులు బంటు శ్రీను, తిరుమలగిరి సైదులు, కిరణ్ తదితరులున్నారు.

# యాభైవేల రూపాయల ఆర్థిక సాయం అందజేత



**పెద్ద అడిశర్లపల్లి,అక్టోబర్ 04(మనంన్యూస్):** చిన్నపటి నుండి బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్న గుడిపల్లి గ్రామానికి చెందిన బోడ కిరణ్ కుమార్ కూతురు బేబీ (10)సంవత్సరాలు. చిన్నప్పటి నుండి మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న బేబీ కి యాదాద్రి ఇన్ఫ్రా ఛైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తన వంతు సాయంగా 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తను చేసిన ఆర్థిక సహాయం మా కుటుంబానికి ఎంతో ఆసరాగా నిలుస్తుంది అని బేబి తండ్రి బోడ కిరణ్ ఆనందం వ్యక్తం చేశారు. ఇంతకాలం ఆర్థిక ఇబ్బందులతో ఉండడంతో ఆపరేషన్ కి ఎక్కువ ఖర్చు అవుతుందని అంత డబ్బులు పెట్టుకోలేక ఇన్నాళ్లు ఆపరేషన్ చేయించలేదని,హైదరాబాద్ కామినేని హాస్పిటల్ లో నాకున్న డబ్బులు అన్ని ఖర్చు చేసి ఆపరేషన్ చేయించామని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మాకు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్ గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని బేబి తండ్రి తెలిపారు. ఎంతోమంది పేద ప్రజలకు ఆర్థిక సహాయం చేస్తూ, ఎక్కడ ఆపతి ఉన్న నేనున్నానని ముందుకు వచ్చే యువ నాయకులు నూతనంగా ఏర్పడిన గుడిపల్లి మండలంలోని కోదండపురం గ్రామంలో ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ గారి కుమారుడు కావడం మాకు అదృష్టంగా భావిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తూ పేద ప్రజలకు ఆసరాగా నిలవాలని అక్కడి ప్రజలు కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ బలహీన వర్గం నుంచి వచ్చిన మేము ప్రజల యొక్క ఆశీస్సులు అభినందనలు ఉండడంతో ఈ స్థాయికి ఎదిగామని యొక్క ఆధార అభిమానాలు ఉంటే మరెన్నో సేవా కార్యక్రమంలో ముందుండి, పేదరిక నిర్మూలన కోసం నాకు తోచిన విధంగా సహాయం చేసుకుంటూ వెళ్తానని ఆయన అన్నారు.

# వచ్చే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ కు అవకాశం కల్పించాలి

**- అట్టడుగు పేదలకు ఉన్నంతలో పండుగ పూట సీఎం కేసీఆర్ కోటి చీరెలు అందిస్తున్నారు**
**- మోసపూరిత హామీలిస్తూ ఎన్నికల కోసమే వచ్చే నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**- మోత్కూరులో బతుకమ్మ చీరెలు, స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**



**మోత్కూర్ :** అట్టడుగు పేదలకు ఉన్నంతలో పండుగ పూట సీఎం కేసీఆర్ కోటి చీరెలు అందిస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా నిత్యం నియోజకవర్గాల్లో ప్రజలతోనే ఉన్నారన్నారు. మోత్కూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపాలిటీలో 5860 మందికి, మండలంలో 5895 మందికి బుధవారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్రెడ్డితో కలిసి బతుకమ్మ చీరెల పంపిణీని ప్రారంభించారు. క్రీడా ప్రాంగణాల క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేరు ప్రస్తావించకుండానే వాళ్లెవరో ఆరు గ్యారెంటీలంటూ స్కీంలు ప్రకటించారని, పింఛన్ రూ.4 వేలు ఇస్తామని, దళితబంధు రూ.12 లక్షలు ఇస్తామని ప్రకటిస్తున్నారని, 60 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఇవన్నీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. నిన్న మొన్న అధికారంలోకి వచ్చిన కర్ణాటకలో ఐదు గ్యారెంటీలు ప్రకటించారని, వాటిని అమలు చేయడానికి నానా తిప్పలు పడుతూ ఒక్కో పథకానికి మంగళం పాడుతున్నారని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయాలంటే ఏడాదికి రూ.3 లక్షల కోట్లు కావాలని, రాష్ట్ర బడ్జెటే రూ.2.70 కోట్లు అని, మిగతా డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారని, ఉద్యోగుల జీతాలు, ఇతర రాష్ట్ర అభివృద్ధి అవసరాలకు ఏం చేస్తారని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఎవరు అడగకున్నా, ప్రజలు తమకు ఇది కావాలని వినతిపత్రాలు ఇవ్వకున్నా ప్రజలు, రైతుల బాగుకోసం ఆలోచించి రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, కల్యాణలక్ష్మి, షాదీముబాకర్, కేసీఆర్ కిట్, దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, కాళేశ్వరం, మిషన్ భగీరథతో సాగు, తాగునీరు అందిస్తున్నారని తెలిపారు. బతుకమ్మ చీరెలపై కొందరు విమర్శలు చేస్తున్నారని, అట్టడుగు పేదలకుఉన్నంతలో పండుగ పూట సీఎం కేసీఆర్ కోటి చీరెలు అందిస్తున్నారని, తద్వారా చేనేత కార్మికులకు కూడా ఉపాధి దొరుకుతుందన్నారు. తామంతా నిత్యం ప్రజల మధ్యే ఉంటున్నామని, మోసపూరిత హామీలిస్తూ ఎన్నికల కోసమే వచ్చే నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మూడోసారి కూడా సీఎం కేసీఆర్ ఉంటేనే ఈ పథకాలు ఉంటాయని, ఈ రాష్ట్రం బాగుంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మోత్కూరులో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లో రోడ్లు, మానాయకుంట మూసీలో హైలెవల్ బ్రిడ్జి, మున్సిపాలిటీలో డివైడర్, సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ అభివృద్ధి చేయించానని తెలిపారు. కాళేశ్వరం ద్వారా ఆరు మండలాల్లో గోదావరి జలాలతో భూములు సస్యశ్యామలమయ్యాయని, మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సాగునీరు అందించే ఒక్క బునాదిగాని కాల్వ పూర్తి చేయించడం మిగిలిపోయిందని, ఆ కాల్వను కూడా పూర్తి చేయించి ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ కు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, మండల ప్రత్యేకాధికారి ఎం.యాదయ్య, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, రైతుబంధు మండల అధ్యక్షుడు కొండా సోంమల్లు, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కూరెళ్ల కుమారస్వామి, వనం స్వావి పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ గా మారిన సీ సీ రహదారి



**చింతపల్లి అక్టోబర్ 4 (మనం న్యూస్):** రంగారెడ్డి నల్లగొండ జిల్లా సరిహద్దులోని చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్) శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే సమీపంలో సిసి రహదారిపై చెత్తాచెదారం పేరుకుపోవడంతో దుర్వాసన వేదవేల్లుతుంది. దీంతోపాటు పందులు పదుల సంఖ్యలో సంజరిస్తూ ఉండడం వల్ల స్థానికులకు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకోక పోవడం వల్ల స్థానికులకు శాపంగా మారింది. రహదారిపై వెళ్లే వాహన చోదకులు దుర్వాసన భరించలేక అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన కుంభం



**వలిగొండ, అక్టోబర్ 4 (మనం న్యూస్):** వలిగొండ మండలం నాగారం గ్రామానికి చెందిన బండ అంజయ్య జంగమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవల గ్రామానికి చెందిన అంజయ్య జంగమ్మ ప్రమాదవశాత్తు వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ షాక్కు గురై మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అనిల్ కుమార్ రెడ్డి బుధవారం బాధితుల ఇంటికి వెళ్లి పరామర్శించి ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ తీగల కృష్ణయ్య, ఎంపిటిసి బెలిదే సునీత నాగేశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, నాయకులు బోళ్ల శ్రీనివాస్, బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతికి కృషి చేసే పార్టీ బీఆర్ఎస్ పార్టీ..

**-మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్ట మల్లేష్ గౌడ్**



**వేములపల్లి అక్టోబర్ 4( మనం న్యూస్ ) :**మహిళ అభివృద్ధికి కృషి చేసే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్ అన్నారు. మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షతో కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, బతుకమ్మ చీరల పంపిణీ, కెసిఆర్ కిట్టు, గృహలక్ష్మి, అంగన్వాడీలలో బాలింతలకు ప్రత్యేక పౌష్టికాహారం వంటి అనేక సంక్షేమ పథకాలను మహిళల కొరకు ప్రవేశపెట్టారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ,అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుపై కొందరు మహిళను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని భావించిన, అలాంటి రాజకీయ పార్టీలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. శెట్టిపాలెం గ్రామంలో విజయలక్ష్మి మహిళకు గృహలక్ష్మి పథకంలో తన పేరు నమోదయాల చూస్తానని పలుమార్లు తెలియజేసిన, ఆమె కావాలని ఎమ్మెల్యే మాట్లాడుతున్న సమయంలో కొందరు వ్యక్తుల ప్రోద్బలంతో ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసిందని అన్నారు. సదరు విజయలక్ష్మిని మహిళ కూతురు వివాహానికి కల్యాణ లక్ష్మి పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిందని గుర్తు చేశారు. అర్హత కలిగిన మహిళలకు గృహలక్ష్మి పథకాన్ని వర్తింప చేస్తామని అన్నారు. అదేవిధంగా గృహలక్ష్మి పథకానికి అర్హత కలిగి ఉంటే విజయలక్ష్మికి ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఇరగువెంకటయ్య, కట్ట వెంకటయ్య, గోపాల్ రెడ్డి, నాగరాజు, అంజిరెడ్డి, వెంకటరెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ పనులు జెసిబీ సహాయంతో పూర్తి చేపిస్తున్న సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు

**మునుగోడు అక్టోబర్ 04(మనం న్యూస్) :**

మునుగోడు మండల కేంద్రంలోని 1వ వార్డు ఎస్సీ కాలనీలో మార్కెట్ యార్డులో ప్రహరి గోడ పక్కన ఉన్న డ్రైనేజ్ (మోరి) పనులను బుధవారం రోజున సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు జెసిబి సహాయంతో తీయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కాలనిలో ఉన్న ప్రజలు రోగాల బారిన పడకుండా పరిసర వీధులు పరిశుభ్రతగా ఉండాలని అని అన్నారు.

# వచ్చిందే టైం.. చేసిందే డ్యూటీ..!

**-సమయపాలన పాటించని ఉద్యోగులు**
**-ఉదయం 11 దాటినా తాళం తీయని వైనం**
**ఎంపిడిఓ కార్యాలయంలో ఇష్టానుసారంగా విధుల నిర్వహణ**
**-మండల కేంద్రం లో పోస్టల్ అధికారుల సైతం విధుల పట్ల నిర్లక్ష్యం**





**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 4, (మనం న్యూస్ ):** నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండల కేంద్రం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు. వచ్చిందే టైం..చేసిందే డ్యూటీ అన్న చందంగా తయారైంది. మాదే ఆఫీసు మా ఇష్టం వచ్చిన సమయానికి మేము వెళ్తాం మమ్మల్ని ఎవరేం చేయలేరు అని ఉదయం 11 దాటినా ప్రభుత్వ కార్యాలయానికి ఉద్యోగులు రాని సంఘటన బుధవారం ఉదయం అడవిదేవులపల్లి మండలం కేంద్రం లో చోటుచేసుకుంది. ఉదయం 11 అవుతున్న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి.మండలం లో ఏ పని జరగాలన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ప్రజలు వెళ్తుంటారు. కానీ అందులో ఉన్న ఉద్యోగులు 11 అవుతున్న కార్యాలయానికి రాకపోవడంతో వచ్చిన ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. విధుల సమయం అవుతున్న కాలి కుర్చీలు దర్శనం ఇవ్వడంతో ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు సమయపాలన తో పాటు తమ విధులను సక్రమంగా నెరవేరుస్తారు. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం సమయపాలన పాటించకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు అంటే అతిశయోక్తి లేదు. ప్రభుత్వ కార్యాలయమే కదా తమ ఇష్టం వచ్చిన సమయానికి రావచ్చున్న దిమాతో ఉద్యోగులు ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.ప్రజా పరిషత్ కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయంటే ఈ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా సమయపాలన పాటించని ఉద్యోగులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు పై అధికారులను కోరుకుంటున్నారు.అదేవిధంగా మండల కేంద్రం లో పోస్టల్ అధికారుల సైతం విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పోస్ట్ ఆఫీస్ లో పింఛన్లు ఇచ్చే పోస్టల్ అధికారి సమయపాలన పాటించడం లేదని వృద్ధులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వృద్దులు గంటల తరబడి ఎండలో క్యూ లో నిలబడి తే వృద్ధులకు కొంత మందికి వృద్దులకు ఫించన్ లు ఇచ్చి , మిగితా వారిని ఇలా రోజు రేపు రండి అని చెప్పి వెళుతున్నారని వృద్ధులు ఆవేదన చెందుతున్నారు. కావున పై అధికారులు వీరిపై దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలి వృద్ధులు కోరుతున్నారు.

### అడవిదేవులపల్లి మండలకేంద్రం రెండవ వార్డ్ సభ్యులు
**-దేవతల సైదయ్య -**

నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండల ప్రజా పరిషత్ లో ప్రభుత్వ ఉద్యోగులు మంగళవారం 12 గంటలకు రావడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులు ఉదయము సమయానికి రావలసిందిపోయి వారు ఇస్టానుసారంగా 11:30 గంటలకు 12 గంటలకు కూడా రావడం జరుగుతున్నది.మమ్ములను ఎవరు ప్రశ్నిస్తారు అనే దిమాతో వారు ఇస్టనుసారంగా వ్యవహరిస్తున్నారు. మండల ప్రజలు వారి కోసము ఎదురుచూసి చూసి అలసిపోయి వెను తిరగవలసి పరిస్థితి ఏర్పడ్డది.బుధవారం కూడా ప్రజా మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ ఆఫీసులో అధికారులు ఎవరు లేకపోవడంతో ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. అధికారులు టైం కు ఎందుకు రారు అని నేను వెళ్లి ప్రశ్నిస్తే బుధవారం మాకు మిర్యాలగూడలో ఆఫీసులోవిధులు నిర్వహిస్తున్న అధికారుల అందరికీ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమ నిమిత్తం ఆఫీసర్లందరూ మిర్యాలగూడ ఆర్డీవో ఆఫీస్ కి మా యొక్క మండల ప్రజా పరిషత్ ఉద్యోగులను రమ్మన్నారని బదులిచ్చారని తెలిపారు.బుధవారం కూడా ఈదే విధంగా జరిగింద అని అడగగా పొంతలలేని మాటలు చెప్పుకొస్తూ న్నారు.ఇకనైనా ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ ఉద్యోగులు సేవలు అందించవలసిందిగా కోరుకుంటున్నారు. పోస్ట్ ఆఫీస్ లో పింఛన్లు ఇచ్చే పోస్టల్ అధికారి సమయపాలన పాటించడం లేదని వృద్ధులైనటువంటి వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వృద్దులకు కొద్దిసేపు పింఛన్లు ఇచ్చిమరి కొందరిని రేపు రండి అని పోస్టల్ అధికారులు చేబుతున్నారు.దీనితో వృద్ధులు ఎంఢలకు తిరగలేక తిప్పలు పడుతున్నారు. సమయానికి రావడం లేదు కదా పోస్టల్ లో వచ్చిన పోస్టు ఉత్తరాలు సమయానికి అందిచడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు సమయ పాలన పాటించి విధులు నిర్వహించేలా పై అధికారులు ద్రుష్టి పెట్టాలని కోరుకుంటూన్నాను.



## పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై పరీక్షలు



**చిట్యాల, అక్టోబర్ 04(మనం న్యూస్ ):** చిట్యాల ప్రాథమిక పాఠశాల నందు ఆర్ బి ఎస్ కే టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిల పై పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే కల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గాయత్రి , ఏఎన్ఎం కవిత, పర్మసీస్ట్ రజిత, ప్రధానోపాధ్యాయులు శ్రీమతి గోలి స్లీవమ్మ, ఎస్ఎంసి చైర్మన్ గోలి భాస్కర్, ఉపాధ్యాయులు శ్రీదేవి, వనజ, మాధవి గార్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## కంకణాల నివేదిత ఆర్థిక సాయం



**త్రిపురారం, అక్టోబర్ 04 మనం న్యూస్:** త్రిపురారం మండలం భారతీయ జనతా పార్టీ మండల పరిధిలోని పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త గండికోట సైదులు ఇటీవలే అకాల మరణం చెందగా తోటి బిజెపి కార్యకర్తలు మృతిని నివాసానికి వెళ్లి సైదులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా లినాగార్జునసాగర్ బిజెపి కంటెస్టేడ్ ఎమ్మెల్యే శ్రీమతి కంకణాల నివేదిత రెడ్డి 10000 వేల రూపాయలను ఆర్థిక సాయం గా అందజేశారులి. ఈ కార్యక్రమంలో సింగం జ్యోతి, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి దామర సంతోష్, మండల కార్యదర్శి గండికోట గోపి, చంద్ శక్తి కేంద్ర ఇన్చార్జి బూత్ అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న, కందుకూరు సైదులు, సుమను, గండికోట శోభన్ బాబు మొదలగున్నవారు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ఫీడర్ గా పెద్దబోయిన శ్రీనివాస్ యాదవ్



**త్రిపురారం, అక్టోబర్ 4 మనం న్యూస్:** త్రిపురారం మండలం బొర్రాయపాలెం గ్రామవాసి అసిస్టెంట్ గవర్నమెంట్ ఫీడర్ గా పెద్దబోయిన శ్రీనివాస్ యాదవ్ ఎంపికయ్యారు .లిలినాగార్జున్ సాగర్ యోజకవర్గం నిడమానూరు కోర్టు మొదటి అసిస్టెంట్ గవర్నమెంట్ ఫీడర్ గా చీఫ్ సెక్రటరీ తిరుపతి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న పెద్ద బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నాడు.

## డబుల్ రోడ్లను శంకుసాపన చేసిన మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి



**నాంపల్లి :** మండలంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఈరోజు మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి నాంపల్లి మండలం నుంచి మల్లెపల్లి వరకు డబుల్ రోడ్డులను వేయించేటందుకు ఈరోజు అంబేద్కర్ చౌరస్తా దగ్గర శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎంపీపీ రవీందర్ రెడ్డి శ్వేత నాంపల్లి రైతు వేదిక కన్వీనర్ ఏడిదొడ్ల రవీందర్ రెడ్డి నాంపల్లి సర్పంచ్ పల్లె రవి కుంభం కృష్ణారెడ్డి బి ఆర్ఎస్ అధ్యక్షులు కార్యకర్తలు తరధితులు పాల్గొన్నారు

# నాంపల్లి మండలాన్ని చిన్న చూపుచూసిన ఎమ్మెల్యే కుసుకుంట్ల

**- నాంపల్లి రెవెన్యూ దీక్ష సాధనను అవమానించిన కుసుకుంట్ల**
**- కావాలనే కుమ్మక్కై నాంపల్లి మండలాన్ని తొక్కేస్తున్న కూసుకుంట్ల**

**నాంపల్లి :** నాంపల్లి మండలం రెవెన్యూ డివిజన్ సాధన కోసం ప్రతిపక్ష నాయకులు అఖిలపక్ష నాయకులు 20 రోజులుగా సాధన చేస్తున్నారు ఈ విషయం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి చెప్పడం జరిగింది కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రతిపక్ష నాయకులను అఖిలపక్ష నాయకులను అవమానించి దూషించడం జరిగింది వాళ్లు ఎంతో సాధన చేస్తుంటే మీరు వెయ్యి రూపాయల కూలికి కూర్చున్నారంటూ అవమానించారు దీనికి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆవేదన వ్యక్తం చేశారు కావాలనే నాంపల్లి మండలాన్ని చిన్నచూపు చూస్తూ నాంపల్లి మండలానికి వచ్చే ఇలాంటి సదుపాయం కూడా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాంపల్లి రెవిన్యూ డివిజన్ కాకపోవడానికి బస్ స్టాప్ రాకపోవడానికి డిగ్రీ కళాశాల రా క పో వ డా ని కి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారణమని తెలిపారు అంతేకాదు ఈరోజు దూషించిన మాటకు తక్షణమే క్షమాపణ చెప్పాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు కార్యక్రమంలో పాల్గొన్న వారు చాంద్ పాషా గాదపాక వేలాద్రి గాదపాక నాగరాజు నాంపల్లి సతీష్ మల్లయ్య తరదితిదులు తెలిపారు



# ఎన్‌బీఆర్ ఫౌండేషన్ కృషి అభినందనీయం..!

- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- 25 ప్రముఖ కంపెనీలతో జాబ్ మేళా..!
- భారీగా జాబ్ మేళాకు హాజరైన నిరుద్యోగులు..!



**మిర్యాలగూడ అక్టోబర్ 4 (మనం న్యూస్) :** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగ యువత కు కొలువులు వచ్చేలా ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ శిక్షణలు ఇవ్వడం, జాబ్ మేళా లు ఏర్పాటు చేయడం అభినందనీయమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు టీ ఎన్ ఆర్ గార్డెన్స్ లో ఎన్ ఎస్ బీ ఆర్ అండ్ టాస్క్ సంయుక్తంగా 25 ప్రముఖ కంపెనీలతో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడారు. నిరుద్యోగులు, ఉద్యోగం సాధించేంత వరకు ప్రయత్నించాలన్నారు. సంకల్ప శక్తితో ముందుకెళ్లాలన్నారు. గ్రూప్స్, పోలీస్ తదితర పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ తరగతులు మెటీరియల్స్ ను అందించడం తో పాటు వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడంలో ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే ముందు ఎన్ బి ఆర్ ఫౌండేషన్ ను ఆశ్రయిస్తే వారికి శిక్షణ ఇస్తామన్నారు. దేశంలోని ప్రముఖ కంపెనీలచే జాబ్ మేళాను మరోసారి నిర్వహిస్తున్నామని నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలన్నారు. ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ



మిర్యాలగూడ నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహిస్తూ యువత భవితకు బాటలు వేస్తూ భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని నిరుద్యోగుల కుటుంబాలల్లో వెలుగులు నింపాలనే ధృడ సంకల్పంతో బహుళ జాతీయ సంస్థల ప్రతినిధులను మిర్యాలగూడ పట్టణ కేంద్రానికి రప్పించి జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్టు జాబ్ మేళాలో ఇంజినీరింగ్, ఐటీ, ఫార్మసి, బ్యాంకింగ్, ఇన్ ఫ్రాస్ట్రక్షన్, టెలికాం, మార్కెటింగ్, హోటల్ మేనేజ్ మెంట్, ఫైనాన్స్, సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్ మొదలగు ఉద్యోగాల భర్తీని 25 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. నిధులను వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డి సి ఎం ఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టాస్క్ ప్లేస్మెంట్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి, ఎం.పి.పి నూకల సరళ హనుమంత్ రెడ్డి, టిఆర్ఎస్ యువనేత నల్ల మోతు చైతన్య, మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, నాయకులు అంగోతు హతిరాం నాయక్, ధర్మ పాల్ రెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధికార ప్రతినిధి శ్రీనివాస్ యాదవ్, సాదినేని శ్రీనివాసరావు, బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, మిర్యాలగూడ మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, చౌగాని బిక్షం గౌడ్, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ పులి జగదీష్, పట్టణ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎం.పీ.టీ.సీలు, బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు కట్టించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే.

- కోదాడలో నూతన ఆర్డీవో కార్యాలయ భవన ప్రారంభంలో ఎమ్మెల్యే బొల్లం



**కోదాడ, అక్టోబర్ 04మనం న్యూస్:** ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భావనాలు కట్టించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం కోదాడ తాసిల్దార్ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన ఆర్డీవో కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు గత పాలకుల హయాంలో చాలీచాలని వస్తువులతో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగుల ప్రజల ఇబ్బందులు తొలగించడానికి వేల రూపాయల బడ్జెట్ అన్ని హంగులతో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నారన్నారు. ఇటీవల నూతన జిల్లాలన్నింటికీ అన్ని హంగులతో కలెక్టరేట్ కార్యాలయాలను నిర్మించి ప్రారంభించారన్నారు. ప్రజలకు అన్ని సౌకర్యాలతో కార్యాలయాలని అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకమైన పాలన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ సాయి గౌడ్, ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, డిఏఓ దేవకర్ణ, ఆర్డీఓ ఆఫీస్ సిబ్బంది డిటి అనిల్ కుమార్, నలమాద భవాని, గంటేపంగ విక్రమ్, శ్వేత, సరస్వతి, మోహినిద్దీన్, పావని, రాధిక, రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామారావు మరణం పార్టీ కి తీరని లోటు

- గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్గొండ జిల్లా :** అడవిదేవులపల్లి మండలం చిట్యాల గ్రామ సర్పంచ్ బొమ్మరబోయిన నాగేంద్ర భర్త మాజీ సర్పంచ్ రామారావు ప్రమాదవశాత్తు రోడ్ ప్రమాదంలో మంగళవారం నాడు మరణించినారు . విషయం తెలిసిన శాసన మండలి మాజీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు , మరియు తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి బుధవారం చిట్యాల గ్రామంలోని రామారావు నివాసానికి చేరుకొని వారి పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసారు... అదే ప్రమాదంలో మరణించిన మరో ఇద్దరి నివాసాలకు చేరుకొని వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి, వారి కుటుంబాలను పరామర్శించారు... ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రామారావు మరణం పార్టీకి తీరని లోటుఅని విచారణ వ్యక్తం చేసినారు. పార్టీకు వారు చేసిన సేవలను స్మరించుకున్నారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్రావు రామారావు పార్థివ దేహాన్ని చూసి కన్నీటి పర్యంతం అయ్యారు, అనంతరం వారి అంతిమ యాత్రల్లో పాల్గొన్నారు.. వారి వెంట రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, %ణజమీ% జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, అంగోతు హతిరాం నాయక్, అడవిదేవులపల్లి మండల నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు...

## నూతన పే రివిజన్ కమిషన్ కలిసిన టీ ఏ న్ జి ఒ నాయకులు



**నల్గొండ - అక్టోబర్ 4 ( మనం న్యూస్ ) :** బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ హైదరాబాద్ లో యన్. శివశంకర్ గారు రిటైర్డ్ ఐఏఎస్ నూతన పే రివిజన్ కమిషన్ చైర్మన్ రాష్ట్ర టీయన్జివోస్ యూనియన్ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, జగదీశ్వర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కస్తూరి వెంకట్ రాష్ట్ర సహాధ్యక్షులు గారు నల్గొండ జిల్లా నుండి జిల్లా అధ్యక్షులు ఎం శ్రవణ్ కుమార్, కార్యదర్శి కంచనపల్లి కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిళ్ల మురళి, పట్టణ అధ్యక్షుడు ఆకునూరి లక్ష్మయ్య మరియు ఇతర జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కమిటీ సభ్యులు గౌరవంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు,... నూతన పేరు రివిజన్ కమిషన్ చైర్మన్ గారు పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగుల ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా త్వరితగతిన పే రివిజన్ రిపోర్ట్ ను ప్రభుత్వానికి అందజేయాలని ఉద్యోగులందరికీ లాభం జరిగే విధంగా అందరి యొక్క ఆర్థిక ఇబ్బందులను తొలగించే విధంగా సుఖ సంతోషాలతో ఉద్యోగులు ఉండి వారు ప్రజలకు సేవ చేసే విధంగా పిఆర్సి కమిటీని రిపోర్టును ప్రభుత్వానికి సరైన సమయంలో అందజేయాలని విన్నవించడం జరిగింది.

## అక్రమ అరెస్ట్ లతో ఉద్యమాలని ఆపలేరు

-బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్



**నాంపల్లి :** మంత్రి జగదీశ్వర్ రెడ్డి నాంపల్లి మండల పర్యటనలో భాగంగా ఎక్కడ అడ్డుకుంటారో అనే భయంతో ముందస్తు గా బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు పౌరులకు లేదా. తెలంగాణా రాష్ట్రంలో బీజేపీ పార్టీకి నిరసన తెలిపే హక్కు లేనట్లు తెలంగాణా రాష్ట్ర మంత్రి పోలీస్ వారితో ముందస్తు అరెస్ట్ లు చేయించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. తెలంగాణా రాష్ట్రంలో అధికార %దీ=ా% పార్టీకి ఒక నీతి ప్రతిపక్ష బీజేపీ కి మరోనీతి అన్నట్లు వ్యవహరిస్తున్నారు తెలంగాణా పోలీస్ వారు. ఈ వ్యవహారాలను ప్రజలు గమనిస్తున్నారు. తప్పకుండ ఈ చర్యలను ప్రతిఘటిస్తాం భారతీయ జనతా పార్టీ నాయకులని అరెస్ట్ చేయానిదే పర్యటన చేసే పరిస్థితులలో లేరు మంత్రులు, %మీూా% లు అని అన్నారు. వారు నిజంగా అభివృద్ధి చేసిన వాళ్ళు అయితే అరెస్ట్ చేయవలసిన అవసరం ఏముంది అని అన్నారు.

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన వేముల వీరేశం



**చిట్యాల, అక్టోబర్ 04(మనం న్యూస్ ):** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆయన నివాసంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ వేముల వీరేశం బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట తాళ్లవెల్లంల గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, వడ్డేపల్లి లక్ష్మయ్య నేత, పలువురు నియోజకవర్గ నాయకులు ఉన్నారు.